ప్రజాశక్తి

బుధవారం 28 ఆగస్టు 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పారిశ్రామిక వాడలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - వెంకటాచలం

మండలంలోని గొలగమూడి రోడ్డు వద్ద ఉన్న పారిశ్రామిక వాడలోని హనీ ఇండస్ట్రీస్, అక్షయపాత్ర, కాకుటూరులోని రెడీమేడ్ కస్టర్లలో కలెక్టర్ ఓ ఆనంద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు అక్షయపాత్ర ద్వారా అన్న క్యాంటీన్లకు, మధ్యాహ్నం భోజనం సరిపడా తదితరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెడీమేడ్ గార్మెంట్ క్లస్టర్లో మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ఉపాధి పొందుతున్న మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. జిఎండిఐసి సుధాకర్, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, ఇండస్ట్రియలిస్ట్ కొట్టే రామ్మూర్తి, వసంతలక్ష్మి ఉన్నారు.

కౌలు రైతులకు 'అన్నదాత' అందేనా..!

నాటి ప్రభుత్వం యజమాని సంతకం మెలిక - నేటి పాలకుల హామీలు ఎప్పుడో ..

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక రకాల పథకాల పేరుతో వరాలు కురిపిస్తోంది.. రైతు రుణ మాఫీ, పంట రుణాలు అందజేత..బ్యాంకుల నుంచి రుణాలు..పండించిన పంటకు గిట్టు ధరలు..ఇలా అనేక రకాలు హామీలిస్తుంది. వ్యవసాయంలో కీలకంగా ఉన్న కౌలు రైతులు విషయంలో హామీల అమలు అంతంత మాత్రంగానే సాగుతోంది. గత ప్రభుత్వం కౌలు రైతులకు రుణం అందించేందుకు యజమాని సంతకం అంటూ మెలిక పెట్టి ఎవరికీ ఉపయోగం లేకుండా చేసింది. అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాపితంగా అన్నదాత సుఖీభవ అమలుచేస్తామని ప్రకటించిన ఎన్‌డిఎ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచనలు మొదలు పెట్టినట్లు కనిపించడం లేదు. కౌలు రైతులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని కౌలు రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కౌలు రైతుల కష్టాలు ఏ ప్రభుత్వంలోనూ తీరడం లేదు. వ్యవసాయం భారంగా మారింది.దీంతో గ్రామీణ రైతాంగం, వివిధ కారణాలతో పట్టణాలకు, విదేశాలకు వలసలు వెళ్లిన తరువాత గ్రామాల్లోని పంట పొలాలను కౌలుకు ఇస్తున్నారు. వ్యవసాయం తప్ప మరో పని తెలియని రైతులు కౌలుకు తీసుకొని కష్టమైనా వ్యవసాయం చేస్తున్నారు. జిల్లాలో ప్రతేడాది 6.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇందులో 4 లక్షల ఎకరాలు కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఎరువులు, విత్తనాలు, ధరలు పెరగడంతోపాటు, సాగుకు భారీగా ఖర్చు చేస్తున్నారు. ఎకరా వరి సాగుచేయడానికి రూ.25 వేల నుంచి రూ.30 వేలు ఖర్చు చేస్తున్నారు. కౌలు ఎకరానికి రూ.25 నుంచి రూ.30 వేలు చెల్లించాల్సిన వస్తుంది. అంటే ఎకరా వరి సాగు చేయాలంటే సుమారు రూ.55 వేల నుంచి రూ.60 వేలు కౌలు రైతుకు ఖర్చు అవుతోంది. ఎకరానికి మూడు పుట్లు దిగుబడి వస్తే, ప్రస్తుతం పుట్టి ప్రభుత్వం మద్దతు ధర రూ.18,500 వరకు ఉంది. అంటే సుమారు రూ.55 వేల వరకు చేతికి వస్తుంది. మద్దతు ధర లభించకపోతే రైతులు నష్టాలు, కష్టాలు తప్ప ఏమీ మిగలదు. వ్యవసాయం మాత్రమే తెలుసుకొని నష్టాలు వచ్చినా కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా సుమారు లక్ష మంది కౌలు రైతులుంటారని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం జిల్లాలో 38,333 కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు కేవలం 15 వేల కార్డులు మాత్రమే ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ కార్డు కేవలం 11 నెలలు మాత్రమే చెల్లుబాటు అవుతోంది. మళ్లీ కొత్తకార్డులు అందజేస్తారు. 2019లో అప్పటి వైసిపి ప్రభుత్వం భూ యజమానులు సంతకం పెడితేనే కార్డులు ఇస్తామంటూ మెలిక పెట్టింది. దీంతో అనేక మంది అర్హులైన కౌలు రైతులకు న్యాయం జరగలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ అమలు కాలేదు. ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క సదుపాయమూ దక్కలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి నేతలు కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం గుర్తింపు కార్డులిచ్చి, తమను ఆదుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు..

సెప్టెంబర్ 9న ఆందోళనలు చేస్తాం..

తుళ్లూరు గోపాల్ - కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి , ప్రభుత్వం ఆదుకోవాలని సెప్టెంబర్ 9న జిల్లాలోని అన్ని తహశీల్దారుల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు పడుతోన్న ఇబ్బందులను ప్రభుత్వం సహృదయంతో అర్థంచేసుకొని , కార్డులు ఇప్పించడంతోపాటు, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. . సెప్టెంబర్ 5న విజయవాడలో రాష్ట్రస్థాయిలో సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



తుళ్లూరు గోపాల్

వక్ఫ్‌చట్ట సవరణలు నిలిపివేయాలి

ఆవాజ్ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : వక్ఫ్ చట్ట సవరణలు చేసే ఆలోచనలకు ప్రభుత్వం స్వస్తి పలకకపోతే అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎ సుభహాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు వక్ఫ్ బోర్డు చట్ట సవరణలను వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడకు వచ్చిన మైనారిటీలను ఉద్దేశించి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎ సుభహాన్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్ల నుంచి అభివృద్ధికి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. 40 చట్ట సవరణలు చేసి వక్ఫ్ బోర్డుని నిర్వీర్యం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. మత స్వేచ్ఛకు ఈ చట్ట సవరణలు విఘాతం కలిగిస్తాయన్నారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలు మైనారిటీలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ ఇక్కడ ఉన్న రాజకీయ పార్టీలు చట్టసవరంలకు మద్దతు తెలిపితే కచ్చితంగా రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఆవాజ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ మాట్లాడుతూ జిల్లాలో చాలా భూములు అన్యాక్రాంతమై ఉన్నాయని వాటికి రక్షణ కంచెలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మైనారిటీ నాయకులు జియా ఉల్ హక్ మాట్లాడుతూ పార్లమెంట్లో చట్ట సవరణలు తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంలో చాలా ఉన్నాయని, వాటిని తక్షణ వక్ఫ్ అధికారులు స్వాధీన పరచుకోవాలన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డును, వక్ఫ్ ఆస్తులను కాపాడుకోవడం ప్రతి ముస్లిం కర్తవ్యమన్నారు. అనంతరం ఆవాజ్ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణలు వ్యతిరేకంగా కలెక్టరేట్ ఎఒకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.యజాన్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ నజీర్ బాషా,షేక్ నాయబ్, షేక్ చాన్ బాషా, సయ్యద్ అన్సర్, షేక్ ఫయాజ్, షేక్ మునీర్ బాషా, మైనారిటీ నాయకులు నవీద్, మౌలానా అజీజ్, ఆసిఫ్ బాషా పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న ఆవాజ్ నాయకులు

పఠాన్ నజీర్ బాషాకు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

మామిడిపూడి సిపిఎం సీనియర్ నాయకులు పఠాన్ నజీర్‌బాషా అనారోగ్య కారణంగా సోమవారం రాత్రి మృతి చెందారు. బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయన మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని కొత్తపాళెం గ్రామంలోని ఆయన నివాసానికి తరలించారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. పఠాన్ నజీర్‌బాషా మృతి చెందిన సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఆయన మృతదేహానికి సిపిఎం జెండా కప్పి ఘన నివాళి అర్పించారు. పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడారు. నివాళి అర్పించినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, జొన్నలగడ్డ వెంకమ రాజు, మూలివెంగయ్య ,గోగుల శ్రీనివాసులు ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, గడ్డం అంకయ్య,మండల కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య,బద్వేల్ వెంకటేశ్వర్లు , రూరల్ మండలం నాయకులు సింహగిరి పాల్గొన్నారు.

పఠాన్ నజీర్ బాషా భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

చంద్రబాబునగర్‌లో 'కార్డన్ సెర్చ్'

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టే వేయాలన్నదే ప్రధానలక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందని నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని చంద్రబాబునగర్ ప్రాంతంలో నగర డిఎస్‌పి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 17 బైకులు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు రౌడీషీటర్ల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాన్యుల్లో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా పేద నాయీబ్రాహ్మణ విద్యార్థులు జిల్లా ప్రతిభా అవార్డులు ఉపకార వేతనానికి దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘం కార్యదర్శి కరేటి వెంకటేశ్వర్లు కోరారు. కందుకూరు పట్టణంలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి నాయీబ్రాహ్మణ సేవాసంఘం, నాయీబ్రాహ్మణ వత్తి ,కళాకారుల సంఘం, ఉద్యోగుల సంఘం ఆర్ యంపి-పియంపి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తమవంతు చేయూతనందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వల్లూరి కోటేశ్వరావు ఫ్యామిలీ తరఫున 5, 000 ప్రకటించారు. పట్టణానికి చెందిన రియల్టర్ గోనుగుంట వేణు 5,116 అందించారు. అక్టోబర్6న ఆదివారం ఒంగోలులోని కాపుకళ్యాణ మండ పంలో నిర్వహించే ప్రతిభా పురస్కారాలకు తమ దరఖాస్తులను ఒంగోలు నగరం లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న శ్రీ రాఘవ బుక్ డిపోలో అందజేయాలని కోరారు. నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు పిల్లుట్ల సుధాకర్ ,నాయీ బ్రాహ్మణ రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు నిడమానూరు ఎలమంద రావు, జిల్లా ఆర్ఎంపీ - పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు ద్రోణాదుల సింగయ్య , కందుకూరు రిటైర్డ్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి మున్నంగి రాంబాబు,రాచపూడి శంకర్, కరేటి వెంకటేశ్వర్లు , కరేటి రాంబాబు ,గోనుగుంట వేణు , వల్లూరు సాంబయ్య ,జరుగు మల్లి మనోజ్ ,వెంకట ముని ప్రసాద్, కొచ్చర్ల మహేష్ , కరేటి సుబ్బారావు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని కొత్త కోడూరు సముద్రతీ రంలోని వేళాంగిణి మాత మహోత్సవాల వాల్ పోస్ట్‌ను మంగళవారం గురువులు లూకాస్ రా జు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేళాంగి ణి మాత మహోత్సవాలు సెప్టెంబర్ నెల 6, 7, 8 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పు ణ్యక్షేత్ర విచారణ గురువులు మరియు డైరెక్టర్ పినపాటి లోకాస్ రాజు తెలిపారు. సహాయ గురువులు సింహం సాగర్ బాబు, జో సఫ్ తం బి, పుణ్యక్షేత్ర కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వరి పైరు పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం మండలంలోని ఇసుకపాలెం గ్రామంలోని వరి పైర్లను పరిశీలించారు తెగుళ్ల నివారణకు సూచనలు చేశాఉ. గామ వ్యవసాయ స హాయకులు ఎస్.డి షర్మిల, నిరీష, సుమంత్, వ్యవసాయ విస్తరణ అధి కారి ప్రసన్న రైతులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ ఎస్‌కె అబ్దుల్ సలాం సమక్షంలో జిల్లాస్థాయి తైక్వాండో సీనియర్ బాల బాలికల ఎంపిక పోటీలు మంగళవారం జరిగాయి. ఈ పోటీల్లో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు కార్యదర్శి పి.అఖిల్ తెలిపారు. బంగారు పతకం సాధించినటువంటి క్రీడాకారులు ఈనెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో తిరుపతిలోనిజరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. బాలికల విభాగంలో.భవ్య శ్రీ,ఎం హర్షిని,కె అస్మిత హర్షల్,ఎస్కే తహెరా,పి మెరిస్టెల్లా,ఎం శైలజ,సిహెచ్ జానకి,కె హాసిని రెడ్డి,అక్షయ,జి సిరి చందన,వై లక్ష్మీ ప్రియ,పి స్నేహ,ఎస్.కె ఫహీమీదా,బాలుర విభాగంలో వరుణ్,ఎస్కే మసూద్,సిహెచ్ రాకేష్ రోషన్,ఎస్కే మహమూద్,వై భాస్కర్ రెడ్డి ఉన్నట్లు తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా అధ్యక్షులు వల్లభుని మనీషా ముఖేష్, జిల్లా కార్యదర్శి పి అఖిల్ అభినందించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖేష్ కుమార్, శ్రీను, చరణ్, సాగర్, సుమంత్ పాల్గొన్నారు.

ఇసుక కొరత సమస్యకు పరిష్కారం చూపాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

ఇసుక కొరత సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఇసుక కొరత సమస్యకు పరిష్కారం చూడాలని కోరుతూ బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కమిటీ ఆధ్వర్యంలోనూ బారాషాహిద్ దర్గా ప్రాంతం నుంచి నిరసన చేపట్టారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నానుద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక కొరత సమస్య నెలకొందన్నారు. దీంతో అనేకమంది భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు పనిలేకుండా పోయిందన్నారు. ఇసుక అందని కారణంగా భవన నిర్మాణ పనులు కుంటుపడ్డాయన్నారు. ఫలితంగా కార్మికులకు పనిలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవన నిర్మాణరంగంపై ఆధారపడి సిమెంట్ గోడౌన్‌లు, పెయింటింగ్ షాపులు, ఐరన్ షాపులలో యజమానులు తమ వాప్యారాలు కుంటుబడిపోవడంతో తమ వద్ద పనిచేసే కార్మికులకు వేతనాలు సరైన సమయంలో ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వాలు చేస్తున్నఅనాలోచిత నిర్ణయాల వల్ల భవన నిర్మాణ రంగాన్ని ఆధారం చేసుకుని నడిచే 40 రకాల పనులు కుంటుపడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం ఆలోచించి ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మిక రంగాన్ని ఆదుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు ఆవుల పెంచలయ్య, ఆర్ శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుకను నిరంతరాయంగా సరఫరా చేయాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతంర చేస్తామన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పి సూర్యనారాయణ, ఎం చిరంజీవి, ఎన్ వెంకట్రావు, శేషం వెంకయ్య, మల్లికార్జున, కె శ్రీనివాసులు కన్నయ్య సుధాకర్ పాల్గొన్నారు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా..

భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు తమ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ సంఘం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె ఖలీల్ కొండా ప్రసాద్ , సిఐటియు రూరల్ కార్యదర్శి కె. కుమార్, బత్తల కృష్ణయ్య మాట్లాడారు. పొరుగు జిల్లాల నుంచి అనేక కుటుంబాలు భవన నిర్మాణ రంగం ద్వారా ఉపాధి పొందుతాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక సమస్యపై సానుకూలంగా స్పందించి ఉచిత ఇసుక పాలసీ ని వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎం సుధాకర్. డి సంపత్ కుమార్. ఎన్ మాల కొండయ్య సుధాకర్ మేస్త్రి రాజయ్య. రత్నం బాజావలి. కష్ణయ్య సురేష్. టి కుమార్ కే కష్ణమూర్తి. కే రవి సిహెచ్ మల్లికార్జున. కార్మికులు పాల్గొన్నారు.

రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన..

వేర్వేరు కేసుల్లో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు

వ్యసనపరులై దొంగతనాలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న పాత నేరస్థులైన ఆరుగురు ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం తోపాటు వారి నుంచి రూ.13.47.500లు విలువ చేసే 372 గ్రాముల బంగారు, 400 గ్రాముల వెండి ఆభరణాలు, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారని ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు. మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నగర, రూరల్ పరిధిలో దొంగతనాలను అరికట్టాలన్న సంకల్పంతో నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో వేదాయపాళెం పోలీసుస్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఆర్ఎస్ కిషోర్‌కుమార్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ టివి సుబ్బారావు, సబ్ ఇన్స్‌పెక్టర్ ఏ.శ్రీనివాసరావు, వారి సిబ్బందితో కలిపి పలు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం గొలగమూడి క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సమయంలో పోలీసులకు పొంత లేని సమాధానాలు ఇచ్చిన కాకినాడ ప్రాంతానికి చెందిన ప్రసాద్, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పసిల సత్యనారాయణ, అమలాపురం ప్రాంతంలో ఓ మహిళా హత్య కేసులో నిందితుడైన హరి కృష్ణ ప్రస్తుతం నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేట, రామ్‌నగర్ నివాసి, ఈస్ట్ గోదావరి జిల్లా, తాళ్లరేవు మండలం, గాడిమొగ, లక్ష్మీపతిపురం ప్రాంతానికి చెందిన కామాడి శ్రీనివాసు, ఉస్మాన్‌సాహెబ్‌పేట ప్రాంతానికి చెందిన మర్లపాటి శ్రీహరి, మినీబైపాస్‌రోడ్డు, శ్రీనివాసఅగ్రహారం ప్రాంతానికి చెంది బి.లక్ష్మయ్యలను అదుపులోకి తీసుకున్నామన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో పలు కేసుల్లో నిందితులుగా శిక్షను అనుభవిస్తున్న సమయంలో స్నేహితులై జిల్లాలో దొంగతనాలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్నారని పోలీసు విచారణలో అసలు నిజాలు బహిర్గతం అయ్యాయన్నారు. వేదాయపాళెం పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులకు సంబంధించి, నవాబుపేట, బాలాజీనగర్ ప్రాంత పోలీసు స్టేషన్లలో నమోదైన పలు కేసుల్లో వీరు నిందితులని ప్రాథమిక విచారణలో నిర్ధరణ అయిందని, నిందితులందరినీ కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ప్రతిభను కనపరిచిన వేదాయపాళెం పోలీసు స్టేషన్ ఎస్ఐ శ్రీనివసరావు, ఏఎస్ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ జి.సుబ్బారావు, కానిస్టేబుల్స్ ఎస్.గోపాలయ్య,కె.నాగరాజు, ఎం.గురుమహేష్, సిహెచ్‌కె చంద్రవర్ధన్,బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిబ్బంది కెవి సుధాకర్, కానిస్టేబుల్స్ ఎం.శ్రీహరి, ఏ.తిరుపతిలకు రివార్డులు అందజేశారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

విలాసాలకు బానిసలై తమ అవసరాల నిమిత్తం సులువుగా నగదు సంపాదించే క్రమంలో మారు తాళాలను ఉపయోగించి మోటారు సైకిళ్ల దొంగతనం చేసి తప్పించుకొని తిరుగుతున్న కర్పూరం శివరామకృష్ణారెడ్డి, రవ్వ శ్రావణ్‌కుమార్ అను ఇద్దరు యువకులు పోలీసులు అరెస్టు చేశారని ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు. మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కన్ఫారెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను మీడియకు వెల్లడించారు.

డిఎస్‌పికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

రూరల్ డిఎస్‌పికి ఎస్‌పి పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు :గంజాయి అక్రమ రవాణా అరికట్టే క్రమంలో వాహనాలు తనిఖీ చేస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు, గంజాయి స్మగ్లర్ వాహనంతో ఢీకొట్టడంతో తప్పించుకునే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురైన రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావు ఓ ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విశ్రాంతి తీసుకుంటున్న రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావు ఇంటికి వెళ్ళి ఎస్‌పి కృష్ణకాంత్ పరామర్శించారు. విధి నిర్వహణలో ఆయన చూపిన ధైర్యసాహసాలను మెచ్చుకొని అభినందించారు. ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం రూరల్ డిఎస్‌పి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ధైర్యంగా ఉండాలని సూచించారు.

'అవెన్యూస్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు : నెల్లూరు ప్రశాంతి నగర్, బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో ప్రథమ స్థానం పొందారు. జూలై లో కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో జరిగిన ఆర్చరీ పోటీలలో అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థి అభి శ్రీ వర్ధన్ సిల్వర్ మెడల్ సాధించారు. అతని సోదరి అయినటువంటి గోష్మితా రెడ్డి కూడా గోల్డ్ మెడల్ పొందారు. విద్యార్థులు అద్భుత నైపుణ్యం చూపించడం పట్ల అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ యాజమాన్యం అయిన అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ వ్యవస్థాపకులు నెల్ కాస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పొన్నవోలు దీపక్ రెడ్డి స్కూల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. వారిని సన్మానించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించడం సంతోషకరమన్నారు. వారికి అన్ని విధాలా యాజమాన్యం తోడ్పాటు నందిస్తుందని పొన్నవోలు దీపక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు, కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య, ప్రిన్సిపల్ శ్వేతా సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది పాల్గొని పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి పరిస్కరించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఎటువంటి ఆధారాలు లేని ఎస్‌టిలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డుల మంజూరు, వచ్చేనెల 1వ పింఛన్ల పంపిణీ, ఉపాధిహామీ పనిదినాల పెంపు, పాఠశాలల్లో నాడునేడు అభివద్ధి పనుల పూర్తి మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారుకలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తిక్ , జడ్పి సిఇవో కన్నమనాయుడు, డ్వామా పిడి శ్రీనివాసులు, డిఇవో రామారావు, సమగ్రశిక్ష ఎపిసి ఉషారాణి పాల్గొన్నారు.

వెబ్‌ల్యాండ్‌లో అప్‌లోడ్ చేయాలి

భూముల కన్వర్షన్ డేటా వెబ్ ల్యాండ్లో అప్లోడ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో భూముల మార్కెట్ విలువ సవరణ పై సమావేశం రెవిన్యూ, రిజిస్ట్రేషన్ ,మునిసిపల్ ,అధికారులతో జాయింట్ కలెక్టర్ మరియు చైర్మన్ మార్కెట్ వాల్యూ కమిటీ అధ్యక్షతన జరిగింది.సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో భూముల శాస్త్రీయ మార్కెట్ విలువను నిర్ధారించాలన్నారు.

సిఐ గంగాధర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గంజాయి స్మగ్లర్లను తెలివిగా పట్టుకున్న ఆత్మకూరు సిఐ గంగాధర్‌ను జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ ప్రత్యేకంగా రివార్డు అందించి అభినందించారు. జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున ఓ గంజాయి స్మగ్లర్లను ఛేజింగ్ చేస్తూ వృత్తిధర్మం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి గాయపడి స్మగ్లర్లను మర్రిపాడు వద్ద పట్టుకున్న సిఐను ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు. ఈ ఛేజింగ్‌లో పాల్గొన్న ఎస్ఐలు ముత్యాలరావు, విశ్వనాధరెడ్డి, ఆత్మకూరు హెడ్ కానిస్టేబుల్, ఇతర కానిస్టేబుళ్లకు ప్రశంసాపత్రాలను, రివార్డులు అందజేశారు.

ఎస్ఐలకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం

వాహనాలు తనిఖీ చేస్తూ గంజాయి స్మగ్లర్ తెగించి ఢీ కొట్టి పరారైన గంజాయి స్మగ్లర్లను డిసిపల్లి వద్ద పట్టుకొని అరెస్ట్ చేసినందుకు ఎస్‌పి కృష్ణకాంత్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎ.సూర్య ప్రకాష్ రెడ్డిని అభినందించారు. మంగళవారం నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఎస్‌పి చేతుల మీదుగా ఎస్ఐ సూర్య ప్రకాష్ రెడ్డి రివార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : గంజాయి స్మగ్లింగ్ చేస్తు డిసిపల్లి వద్ద ఢీ కొట్టి పరారైన స్మగ్లర్లను డిసిపల్లి వద్ద పట్టుకొని అరెస్ట్ చేసినందుకు ఎస్‌పి కృష్ణకాంత్ ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాసులును అభినందించారు. మంగళవారం నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఎస్‌పి చేతుల మీదుగా రివార్డు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ప్రశంసాపత్రాలు అందజేత

ప్రజాశక్తి-కావలి

'మన టిడిపి యాప్'ను అత్యధికంగా వినియోగించి సామాజిక మధ్యమాల్లో టిడిపికి విశేష ప్రచారం కల్పించిన అంబటి కిషోర్ చౌదరి, ప్రళయకావేరి సాయి శివరాం, దేవరపాటి నాగేశ్వరరావు, కావలి జగన్ మోహన్ రావు, తటవర్తి సాయి చరణ్, పట్నం బాలకృష్ణ, నక్కల రవి, కంచర్ల సీతారామయ్యలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా సంతకం చేసి పంపిన ప్రశంసాపత్రాలను కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఇలాగే పార్టీ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని రైతులకు పంటలపై మంగళవారం అగ్రికల్చర్ ఎఒ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కిరాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ వనరుల అధికారి ఎం.గీతాకుమారి హాజరయ్యారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు లేని సమయంలో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే అధిక దిగుబడులు సాధించి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. సేంద్రియ ఎరువులు వాడనందున పొలంలోని నేల జీవం కోల్పోయి క్రమేణా పంట ఉత్పాదక శక్తి క్షీణిస్తుందని, క్రమేపీ రసాయనిక ఎరువుల మోతాదు పెంచాల్సి వస్తుందన్నారు.. కాలక్రమేణా, సూక్ష్మపోషకాల లోపాలు అధికమవుతాయని, దాంతో దిగుబడి తగ్గి ఖర్చు అధికమవుతుందని తెలిపారు. నెల్లూరులోని జీవ నియంత్రణ ప్రయోగశాలలో, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతిలో లభించే జీవనఎరువులు వాడుకొని రసాయన ఎరువుల మోతాదు 25శాతం వరకు తగ్గించుకోవాలని వివరించారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యతను వివరిస్తూ రసాయన ఎరువుల వాడకం వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. జీవన ఎరువుల వినియోగం ద్వారా కాంప్లెక్స్ వినియోగం తగ్గించి పెట్టుబడులు ఆదా చేసుకోని దిగుబడులు 10 నుంచి 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

సంఘ సేవకుడు మాలకొండా రెడ్డి

ప్రజాశక్తి-కావలి

ఫలాపేక్ష లేకుండా అలుపెరుగని సంఘ సేవకుడు మాలకొండారెడ్డి అని, భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి నాగసాయి సూరి పేర్కొన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సంధర్భంగా గూడూరులోని డిఆర్‌డబ్ల్యు కళాశాల హాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రసార మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాలుగు దశాబ్దాల సంఘ సేవకుడు సామాజిక చైతన్య శీలి మాలకొండారెడ్డిని ఘనంగా అభినందనలతో సత్కరించారు. నాగసాయిసూరి మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానాన్ని విద్యార్థులు, యువతకు అందిస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివిధ జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాలకొండారెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మహేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి, నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కన్నన్, జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి

జనతాపేట నివాసులు శారద.బాశిరాజు జన్మదినం సందర్భంగా వారి కుమారులు, కోడళ్ళు, మనవళ్ళు, కళ్యాణ్ చక్రవర్తి, మౌనిక, చూమన్ వర్మ, లిత్విక్ వర్మ, రాఘవేంద్ర రాజు, వందన, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం బుడంగుంట గిరిజన కాలనీలో 120మంది గిరిజనులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పుట్టినరోజు జరుపుకుంటున్న శారద. బాశి రాజు వారి కుటుంబ సభ్యులు పాల్గొని గిరిజనులకు అన్నదానం చేశారు. అలాగే మరోదాత కావలి పట్టణ నివాసులు షేక్.మస్తాన్ - నాజుని దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు అఖిల్ సర్వాయిపాలెంలోని గిరిజనులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాత అఖిల్, వారి అక్కయ్య మమ్మోలా, వారి స్నేహితురాలు ప్రశాంతి పాల్గొని గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అప్తాలజిస్ట్ బి.సాహితీ కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దృష్టి లోపాలు ఉన్నాయా లేవా అని ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందని అందులో భాగంగా ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పరిశీలించామన్నారు. నేత్రదాన పక్షోత్సవాలల్లో భాగంగా ఈ పరీక్షలు ప్రధానోపాధ్యాయులు నాయబ్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. దృష్టి లోపం గుర్తించిన విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థులకు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

మాట్లాడుతున్న కలెక్టర్ ఒ ఆనంద్

ప్రభుత్వం సెజ్‌ల కోసం కేటాయించిన భూములలో పూర్తి స్థాయిలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కొడవలూరు మండలం బుద్దావారిపాలెం, చంద్రశేఖరపురంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ భూములను పరిశీలించారు. ఇఫ్కో కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. సెజ్ భూములలో పరిశ్రమల ఏర్పాటు ,నీటి అవసరాలు, అనుమతులు, భూముల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఇఒ సుధాకర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెజ్ భూములలో పెద్దపెద్ద కంపెనీలు వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేయాలన్నారు. పెద్ద పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాస్టర్ ప్లాన్లు మార్పులు చేసుకోదలిస్తే నూడాకు దరఖాస్తు చేయాలని సూచించారు. మార్పు చేసిన మాస్టర్ ప్లాన్‌కు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని నుడా వి.సి.కి తెలిపారు. సెజ్ భూములలో ఉపాధి హామీ ద్వారా చేపెట్టవలసిన పనులుంటే వెంటనే మంజూరు చేస్తామన్నారు. పరిశ్రమల కోసం మీధానికి కేటాయించిన భూములకు నీటి సమస్య ఉంటే పరిష్కరించాలని, ఎపిఐఐసి అధికారులకు సూచించారు. పరిశ్రమలు సెజ్ భూముల విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఎపిఐఐసి అధికారులు సమన్వయం చేసుకొని పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఇఫ్కో అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్‌డిఒ శీనా నాయక్, ఎపిఐఐసి డిప్యూటీ జెడ్ఎం, సురేష్ ఇఫ్కో సిఇఒ టి.సుధాకర్, సిఎఫ్ఒ పాండే, అనిల్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

వంద అడుగుల జాతీయ జెండా పరిశీలన

ప్రజాశక్తి - కావలి

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

కావలి పట్టణంలోని "అన్న క్యాంటీన్" ఎదురుగా ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండా స్థూపాన్ని మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు సందర్శించారు. జాతీయ జెండా స్థూపం ప్రముఖుల చిత్రపటాలను కావలి నియోజకవర్గంలో ఎంఎల్‌ఎగా పనిచేసిన వారి చిత్రపటాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మంచి పని చేశారన్నారు. నెల్లూరుకు విజయవాడకు కొన్నిగుర్తింపులు ఎలా ఉన్నాయో అదేవిధంగా కావలికి కూడా " ఐ లవ్ కావలి" గుర్తింపును ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇంకా మంచి ప్రజలు విస్తృత పరిచి కావలి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దుర్గాబాబు, సిపిఐ కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి.బోస్, కె.నరసింహారావు, చేవూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

దుకాణంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పరిధిలోని బివిఎస్ఆర్ సెంటర్‌లోని ఓ స్పేర్‌పార్ట్స్ దుకాణంలో మంగళవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బివిఎస్ఆర్ సెంటర్‌లోని షాహిద్ స్పేర్‌పార్ట్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దుకాణంలో రూ.20వేలు విలువ చేసే పరికరాలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు మంటలను అదుపు చేశారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రీ సర్వేకు తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని 326 సర్వేలో భూముల రీసర్వే సవరణకు మంగళవారం తహశీల్దార్ కె.వీర వసంతరావుకు వల్లూరు సూరిబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమి తమ తాతల కాలంలో రెండు ఎకరాల 50 సెంట్లు అన్నదమ్ములకు ఉన్నట్లు ఆయన తెలిపారు. రీసర్వేలో భూమి తమ పేరుపై మార్చలేదన్నారు. గ్రామ సర్వేయర్‌ను అడగ్గా కొంత భూమి తుమ్మల గంగాధరం పేరు మీదుగా ఉన్నదని, ఆయనకు 30యేళ్ల క్రితమే పట్టా మంజూరు చేశారని చెప్పారన్నారు. తుమ్మల గంగాధరం ఇప్పటివరకు సాగు చేయలేదని ఆ భూమి ఎక్కడుందో గంగాధరంకు తెలియదని ఆయనది తమ గ్రామం కాదన్నారు. పట్టా మంజూరు చేసి మూడు సంవత్సరాల లోపల సాగు చేయలేదని పట్టా రద్దుచేసి మా తాతల కాలం నుంచి ఉన్న భూమిని తన పేరుపై మార్చాలని తహశీల్దార్‌కు విన్నవించుకున్నారు.

తహశీల్దార్‌ను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి అనంతసాగరం

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ కె.వీర వసంత రావును ఆత్మకూరు నియోజకవర్గం జనసేన ఉపాధ్యక్షులు శ్రీనివాస్ భరత్, మండల జనసేన అధ్యక్షులు ఉదయగిరి రవి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని సమస్యల గురించి తహశీల్దార్‌తో పలు విషయాల గురించి చర్చించారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్నట్లు తహశీల్దార్‌కు వివరించారు. కార్యక్రమంలో జనసైనికులు జయప్రసాద్, బంక రమణయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

1న తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

కావలి - తుమ్మలపెంట రోడ్డు నిర్మాణానికి సెప్టెంబర్ 1న శంకుస్థాపన చేస్తున్నట్లు ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో కావలి మండల, పట్టణ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన 9 కిలో మీటర్ల దూరం పాదయాత్ర చేపట్టి, తుమ్మలపెంట చేరుకొని రూరల్ మండలంలోని అన్ని గ్రామాల మహిళలను కలుపుకొని శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31నాటికి రోడ్డు పనులు పూర్తిచేసి నూతన సంవత్సర వేడుకలు ఆ రోడ్డుపై చేసుకునేలా చేస్తామన్నారు. ఐదేళ్లపాటు అనుభవించిన నరకానికి విముక్తి కలిగిస్తూ, రూరల్ మండలం గ్రామాల్లోని ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ఆరోజు ముందుకు వచ్చి పాదయాత్రలో భాగస్వామ్యం అవ్వాలని, రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని, ఆరోగ్యం సహకరించని వారు ముందుగా తుమ్మలపెంట చేరుకోవాలని కోరారు. పట్టణ వాసులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలపాలన్నారు. కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, నాయుడురాంప్రసాద్, పొన్నగంటి రవీంద్ర, గుర్రం సునీల్ కుమార్, బొట్లగుంట శ్రీహరినాయుడు, తిరువీధి ప్రసాద్, ఉప్పుటూరి బాలగురుస్వామి, కిరణ్, తోట వెంకటేశ్వర్లు, షేక్.మస్తాన్, రఫీ, దేవకుమార్, రూరల్ మండల, పట్టణ నేతలు, జనసేన నాయకులు సమ్మును వెంకటసుబ్బయ్య, పొబ్బా సాయి విఠల్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న డాక్టర్ శర్వాణి

పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు (ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు) నిర్వహిస్తున్నట్లు అందులోభాగంగా మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ శర్వాణి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా నేత్రదానం చాలా గొప్పదని ఒకరు చేసే నేత్రదానం ఇద్దరి జీవితాలకి వెలుగునిస్తుందని కాబట్టి ప్రతిఒక్కరూ నేత్ర దానంపై అవగాహన చేసుకొని నేత్రదానంకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ ఉషా సుందరి, ఫోరెన్సిక్ డాక్టర్ దత్త ప్రసాద్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి బ్యారెన్‌ల రిజిస్ట్రేషన్ రెన్యూవల్స్

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డులో 2024-25 పంట కాలానికి పొగాకు బ్యారెన్ల రిజిస్ట్రేషన్ రెన్యూవల్స్ బుధవారం నుండి ప్రారంభం అవుతాయని వేలం నిర్వహణాధికారి జి రాజశేఖర్ తెలియజేశారు. దక్షిణ ప్రాంత తేలికనేలల్లో ఒక బ్యారెన్‌కు 3.37 హెక్టార్లలో 4275 కిలోల పొగాకు పండించడానికి బోర్డు అనుమతిచ్చిందన్నారు. గత పంట కాలానికన్నా 625 కిలోలు అధికమని, ఏపిలో 167 మిలియన్ కిలోలు పొగాకు పండించడానికి అనుమతించారని గతంలో కంటే 25 మిలియన్ కిలోలు అధికమన్నారు. బిఆర్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 10 వరకు, రూ.100 అపరాధ రుసుముతో నవంబరు 7 వరకు రూ.400 అపరాధ రుసుముతో నవంబర్ 20 వరకు బ్యారెన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్స్ చేసుకోవచ్చన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా..

- ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి బిట్రగుంట

బోగోలు మండలం మంగమూరు బ్రిడ్జి వద్ద కారు అదుపుతప్పి కాలువలో పడడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. బిట్రగుంట ఎస్ఐ బోద్య సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం వివరాలను వెల్లడించారు. ముంగమూరులో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ మరమ్మతులకు గురికావడంతో దానిని సరి చేసేందుకు కావలి నుంచి ముంగమూరుకు వెళ్తుండడంతో బ్రిడ్జి వద్ద కారు అదుపుతప్పి కాలువలో పడడంతో బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజన్ అధికారి దువ్వూరు హరికృష్ణ, ప్రయివేటు ఉద్యోగులు జాషువా, రంగయ్య కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 725పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 594పొగాకు బేళ్ళను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 104పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 38ఎన్ బి 61, సిఆర్ 05 ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 27పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.358 కాగా కనిష్ఠ ధర రూ.195, సగటు ధర రూ.267.44 నమోదు కాగా, వేలంలో 14మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

అభివృద్ధికి కృషి చేద్దాం..

ప్రజాశక్తి - కావలి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

కావలి మండలంలో అభివృద్ధి పనులు చేసుకునేందుకు రాజకీయాలు పక్కన పెట్టి, ముందుకు రావాలని కావలి ఎం.ఎల్.ఎ. కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎం.పి.పి. ఆలూరి కొండమ్మ అధ్యక్షతన జరిగిన కావలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో పాల్గొన్న వారిలో కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరి తప్ప, మిగిలిన ఎం.పి.టి.సి.లు, సర్పంచ్‌లు తమ ప్రాంతాల సమస్యలపై స్పందించలేదు. అందుకు స్పందించిన ఎం.ఎల్.ఎ. మాట్లాడుతూ మండలంలో ఎన్నో సమస్యలున్నాయని, వాటన్నిటి గురించి ప్రజా ప్రతినిధులు చర్చించి, తన దృష్టికి తీసుకురావాలని, నిధుల కోసం ఆలోచించవద్దని, వాటి గురించి తాను చూసుకుంటానని భరోసానిచ్చారు. తాను గెలిచి రెండు నెలలయ్యిందని, ఈలోగా అన్ని శాఖల అధికారులతో సమీక్షించానని, ఒక అవగాహన కురావడం జరిగిందని తెలిపారు. తుమ్మలపెంట రోడ్డుకు సెప్టెంబర్ 1వ తేదీన శంకుస్థాపన చేస్తామని తెలిపారు. పట్టణంలోని ట్రంక్ రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. ఇకపై మండల సర్వసభ్య సమావేశంలో ప్రతి సభ్యుడు తమ ప్రాంత సమస్యల గురించి చర్చించాలని కోరారు. ఈ సందర్భంగా జడ్.పి.టి.సి. జంపాని రాఘవులు మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేస్తానని, హామీ ఇచ్చిన ఎం.ఎల్.ఎ. క్రిష్ణారెడ్డి సేవలను ఉపయోగించుకుందామన్నారు. ఎం.ఎల్.ఎ. చొరవకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశం జయప్రదం చేసినందుకు ఎం.పి.పి. కొండమ్మ ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఎం.పి.డి.ఒ. శ్రీధర్, తహశీల్దారు శ్రావణ్ కుమార్, ఇతర అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంతల రోడ్డు

ప్రజాశక్తి-వరికుంటపాడు : గుంతల బతుకుల నుంచి గట్టెక్కేది ఎన్నడో అని తూర్పు కొండారెడ్డి పల్లి, డక్కునూరు గ్రామాల ప్రజలు, వాహన దారులు వేడుకుంటున్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి నుంచి తూర్పు కొండారెడ్డి పల్లి, డక్కునూరు, రొంపిదొడ్ల, గణేశ్వరాపురం మీదుగా వింజమూరుకు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అడుగడుగున అన్ని గుంతలే ఏర్పడ్డాయని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు పేర్కొంటున్నారు. అప్పడెప్పుడో వేసిన రోడ్లను ఇంతవరకు పట్టించుకోలేదని ఈ రోడ్డు గుండా మండల కేంద్రమైన వరికుంటపాడుకు ప్రతి రోజు వివిధ పనుల నిమిత్తం మండల కార్యాలయాలకు, విద్యార్థులు కాలేజీ కోసం ప్రకాశం జిల్లా పామూరుకు ప్రయాణం చేస్తూ ఉంటారు. రాత్రిపూట ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని ప్రయాణించాల్సిందే అని వాహనదారులు వాపోతున్నారు. అడుగడుగున గుంతలు ఏర్పడి కంకర మొత్తం తేలి ప్రయాణించాలంటే చాలా కష్టంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

హుస్సేన్‌కట్టపై ఆక్రమణలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని సర్వే నెంబర్ 1137లో ఉన్న హుస్సేన్‌కుంట ఏ శాఖకు చెందింది.. గత వందల సంవత్సరాల నుంచి పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్న హుస్సేనుకుంట కట్టను భూ దురాక్రమణ దారులు యథేచ్ఛగా ఆక్రమిస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ గ్రామ పంచాయతీ అధికారులు పట్టీపట్టనట్టుగా వ్యవహరిస్తున్న వైనం. ఓ వర్గానికి సంబంధించిన సమాధులను సైతం జెసిబి లతో పెకిలించి ధ్వంసం చేసి దర్జాగా కుంటకట్ట స్థలాన్ని కొందరు వారి పొలాల్లో కలుపుకున్నారని ఆరోపిస్తున్నారు. కుంటపై భాగాన ఉన్న పొలాలకు చెందిన యజమానులు కుంట కాలువ పూడ్చి తమ పొలాలకు నూతన దారిని ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ కొండపై కురిసిన నీరు ఈ కాలువ ద్వారా హుస్సేన్ కుంటకు చేరుతుంది. తద్వారా కుంటలు పుష్కలంగా నీరు చేరుతుంది. ఈ కాలువను పూడ్చివేస్తే భూగర్భ జలాలు ఎండిపోయి పట్టణ ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ముఖ్యంగా గ్రామపంచాయతీకి సంబంధించిన తాగునీరు సరఫరా చేసే బోర్లు కూడా ఈ కుంట దిగువ భాగంలో ఉండడం గమనార్హం. సరైన వర్షాలు పడకపోవడంతో కుంటలో అంతంత మాత్రం నీరు నిలిచి ఉంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఏర్పడే నీటి ఎద్దడిపై ప్రజలు భయాందోళన వ్యక్త పరుస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు హుస్సేన్ కుంట కాలువను పరిశీలించి తీసిన కట్టను యథావిధిగా నిర్మించినప్పటికీ మరో మారు కట్టను తొలగించి కాల్వను పూడ్చి అదే కట్టపై రెండు దారులను ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉంది. గత తహశీల్దార్ సిబ్బందితో తీసిన కట్టను పూడ్చి ఆక్రమణదారులను హెచ్చరించినా.. ఇప్పుడు తహశీల్దార్ తమకు సంబంధం లేదని, ఇరిగేషన్ పంచాయతీ అధికారులు చుకోవాలని గత తహశీల్దార్‌కు తెలియక చేసిన పనికి ఇప్పుడు తమపైకి వస్తుందన్నారు. అయినా ఆ కుంట ఎవరి పర్యవేక్షణలో ఉంటుందో అన్న అధికారులకే సమాధానం దొరక్క తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు హుస్సేన్ కుంట కాలువను పరిశీలించి అన్యాక్రాంతమైన కట్టను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

గతంలో కట్ట వేయిస్తున్న విఆర్ఒ (ఫైల్)

దారి ఏర్పాటు చేసుకున్న ఆక్రమణదారులు

In the Court of the Principal Junior Civil Judge, Gudur
I.A.No. 63 / 2019
O.S.No. 110 / 2011

Posina Ramaiah - Petitioner / Plaintiff
Vs
1. Ravula Ankaiah Gowd (Died) and 5 others -Respondents / Defendants

Notice

To,
R2. Ravula Ravindra,
S/o **Ravula Ankaiah Gowd,**
Residing at Podalakur Village & Mandal, SPSR Nellore District.
R3. Ravula Narayana Rao,
S/o **Ravula Ankaiah Gowd,**
Residing at Plot No.304, Sri Krishna Residency, 2nd Line Road, Sujathamma Colony, Nellore Town, SPSR Nellore District.
R4. Ravula Sreenivasulu Gowd,
S/o Late **Ankaiah Gowd,**
R5. Ravula Sudhakar Gowd,
S/o Late **Ankaiah Gowd,**
R6. Ravula Dasaradharamaiah Gowd,
S/o Late **Ankaiah Gowd,**
Respondents 4 to 6 All Residents of Nellore Town, SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు / వాది మీ మీద పై వారి కోర్టులో ఫైనల్ డిక్రీ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-9-2024దిన** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బందా శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు / వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge, Gudur
I.A.No. 62 / 2019
O.S.No. 135 / 2010

Posina Chinnabbaiah - Petitioner / Plaintiff
Vs
1. Ravula Ankaiah Gowd (Died) and 5 others -Respondents / Defendants

Notice

To,
R2. Ravula Ravindra,
S/o **Ravula Ankaiah Gowd,**
Residing at Podalakur Village & Mandal, SPSR Nellore District.
R3. Ravula Narayana Rao,
S/o **Ravula Ankaiah Gowd,**
Residing at Plot No.304, Sri Krishna Residency, 2nd Line Road, Sujathamma Colony, Nellore Town, SPSR Nellore District.
R4. Ravula Sreenivasulu Gowd,
S/o Late **Ankaiah Gowd,**
R5. Ravula Sudhakar Gowd,
S/o Late **Ankaiah Gowd,**
R6. Ravula Dasaradharamaiah Gowd,
S/o Late **Ankaiah Gowd,**
Respondents 4 to 6 All Residents of Nellore Town, SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు / వాది మీ మీద పై వారి కోర్టులో ఫైనల్ డిక్రీ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-9-2024దిన** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బందా శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు / వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

ప్రజాశక్తి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం 28 ఆగస్టు 2024
44వ వార్షికోత్సవ
నెల్లూరు జిల్లా
ప్రత్యేక అనుబంధం - 8 పేజీలు
Advt Feature

1983 , ఏప్రిల్ 30న ప్రజాశక్తి నూతన భవనం , ఆఫ్‌సెట్ ప్రెస్‌ను ప్రారంభించిన బిటి రణదివే. ప్రక్కన పుచ్చలపల్లి సుందరయ్య (ఫైల్)

తాడేపల్లిలో ప్రజాశక్తి ప్రధాన కార్యాలయ భవనం..

44 ఏళ్ల ప్రజా ప్రస్థానం..!

సాధారణం నుంచి సాంకేతికత వరకు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజాశక్తికి సుద్ధీ చరిత్ర ఉన్నప్పటిక 1981లో ప్రజాశక్తి దినపత్రికగా అవతరించింది. కాఇర్మక, క్షక, కష్టజీవులు, ఉద్యోగులకు వెన్నుదన్నుగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి ప్రస్థానంలో 43 ఏళ్లుగా సాగింది. వామపక్ష, ప్రగతిశీల వాదులు ఎంతో ఉత్సాహం కలిగించే ప్రజాశక్తి వా పత్రిక నుంచి అనేక ఆటుపోట్లను ఎదుబ్కొంటూ ప్రధాన పత్రికలలో ఒకటిగా నిలిచింది. ప్రజాశక్తి ప్రస్థానంలో ప్రజలతోపాటు ప్రజాశక్తి సిబ్బంది, ఉద్యోగులు కృషి ఎంతో ఉంది. ప్రజాశక్తి పత్రికకు తొలి సంపాదకులుగా మోటూరు హనుమంతరావు వ్యవహరించారు. కంపోజింగ్ నుంచి బుడి బుడి అడుగులతో ప్రాంభమైన ప్రజాశక్తి నేడు 8 ఎడిషన్లతో దిగ్విజయంగా ముందుకు సాగుతోంది. ఆధునిక యంత్రాలు, సిబ్బందికి నైపుణ్యం, నూతన భవన నిర్మాణాలతో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం చేసుకుంది. అంచెలంచలుగా సమగ్ర దినపత్రికగా, నేడు రాష్ట్రంలో ప్రజల పక్షపాతిగా ప్రజాశక్తి సాగుతోంది. నెల్లూరు జిల్లాలోని ప్రజాశక్తి ప్రస్థానం ఎంతో కీలకం. కేవలం ఒక్క విలేకరితో ప్రారంభమై నేడు అన్ని మండలాల్లో విలేకర్లతోపాటు జిల్లా కేంద్రంలో సిబ్బంది, సబ్ ఎడిటర్లు, కంప్యూటర్లు ఏర్పాట్లు చేసుకుని నిరంతరం వార్తావాణిగా కొనసాగుతోంది. ప్రజాశక్తి ప్రజల పత్రికగా అనేక ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలిచింది. అవినీతి, అక్రమాలు, సామాజికోద్యమాలపై ఎప్పటిక ప్పుడు పరిశోధనాత్మక కథనాలు ఇస్తూ అనేక విజయాలు సాధించింది. జిల్లాలో జరిగే రాజకీయ మార్పులు, అవినీతి కుంభకోణాలను వెలికితీసి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది. ఎందరో ప్రజాశక్తి సిబ్బంది, ప్రకటన కర్తల సహాయ సహకారాలతో 43 ఏళ్ల దిగ్విజయ యాత్ర కొనసాగిస్తోంది. నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ ప్రజాశక్తి నూతన ఒరవడి అందిపుచ్చుకుంటూ ప్రజలపక్షాన మరింత గట్టిగా తన వాణిని వినిపిస్తుందని ప్రజలు ఆశపడుతున్నారు.

అనేక ప్రత్యేక సంచికలు

జిల్లాలో వివిధ రంగాలపై ప్రజాశక్తి అనేక ప్రత్యేక సంచికలు ప్రచురించింది. గ్రామ పంచాయతీలు, విద్య, వైద్య రంగాలు, జిల్లా సమగ్రాభివృద్ధి పై ప్రత్యేక సంచికలు వేయడం జరిగింది. పాలకుల విధానాల వల్ల జరిగే లాభనష్టాలను విశ్లేషించి సమాచారం ఇవ్వడం, ప్రజలపై మోసే భారాలను చెప్పడం కీలకంగా సాగింది. బ్యాంకులు, ఎల్ఐసి, టెలికమ్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పోరాటాలకు సంఘీభావంగా ప్రత్యేక సంచికలు తేవడం జరిగింది.

adani KRISHNAPATNAM PORT FASTEST GROWING PORT IN INDIA

Krishnapatnam Port is one of India's fastest growing seaports. It has emerged as a world-class port with outstanding services, facilities and is fast becoming a port of choice for all internatinal cargo originating from and destined to the Southern and Central India. Port believes in operatively creating infrastructure ahead of the demand and also to spur new new industrial growth. with a mission to become a leading port, it operates on all the parameters of operations, including optimum cost, reliability, time, and offers the best available service to customers. ● The loading / discharging rates for all commodities are among the most efficient in India ● Capacity to handle all types of cargoes ● 3-tier security protection ● Customs office is present inside the port providing quick customs clearance & documentation ● 24/7 Customer Service ● Safety * Quality Management Processes in Pace ● The port is working In a number of ways, including direct habitat preservation and pollution reduction, to protect the surrounding invaluable habitats ● Transshipment Facilities

adani

24/7 Customer Service : P.O. Bag No. 1, Muthukur, Dist, nellore-524 344, Andhra Pradesh, India. Tel: +91 861 2377 999 / 970 4123 987 / 989 | Fax : +91861 2377 046
AKPL : +91 80081 53789 | customer.service@adani.com AKCTPL : +91 80086 12345

నూతన న్యాయ చట్టాల అమలు తొందరపాటు చర్య

ఈ మూడు చట్టాల అమలు తీరుపై ప్రతి క్లాజును పార్లమెంటులోనూ, సివిల్ సొసైటీలోనూ విస్తృతంగా చర్చ జరగాలి. సీనియర్ న్యాయవాదులు, సుప్రీంకోర్టు, హైకోర్టు మాజీ న్యాయమూర్తులు, పత్రికా సంపాదకులు, ప్రముఖ జర్నలిస్టులు, లా కాలేజీలు, యూనివర్సిటీ ప్రొఫెసర్లతో చర్చలు జరిపి వారి సలహాలు, సూచనలు కేంద్రం స్వీకరించాలి. వారు లేవనెత్తిన లోపాలు సవరించాలి. .ప్రభుత్వం బేషజాలకు పోయి తొందరపాటుతో ఈ చట్టాలను అమలు చేయరాదు.

డాక్టర్ కె. రామ్ కిశోర్

ఇప్పటివరకు అమలులో వున్న బ్రిటీష్ చట్టాల స్థానాల్లో కేంద్రం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలు జులై 1 నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సి.ఆర్.పి.సి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐ.ఎ.ఎ) స్థానంలో భారతీయ న్యాయసంహిత (బి.ఎన్.ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బి.ఎస్.ఎ) అమలులోకి వచ్చాయి. అయితే వివిధ వర్గాల నుంచి నూతన చట్టాలపై అభ్యంతరాలు వ్యక్తమవు తున్నాయి. చర్చ లేకుండా ఆమోదించడమేమిటని పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగాయి. వీటి అమలు నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఇప్పటికే ఓ పిటిషన్ దాఖలైంది. గతేడాది డిసెంబర్‌లో సదరు చట్టాల తాలూకు బిల్లుల ఆమోదం సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభ నుంచి ఏకంగా 146 మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారనీ, పార్లమెంటు సభ్యులతో చర్చ జరపకుండానే కేంద్రం బిల్లులను ఏక పక్షంగా ఆమోదించిందని పిటిషనర్లు పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు సిఎంలు ఈ చట్టాల అమ లును వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. క్రిమినల్ లాయర్లు, దర్యాప్తు సంస్థలు, న్యాయమూర్తులు, సాధారణ పౌరులతో విస్తృత స్థాయిలో సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరిం చకుండానే ఈ చట్టాలను తొందరపాటుతో తీసుకొచ్చారని గుర్తుచేసింది.

'రాజద్రోహం' స్థానంలో 'దేశద్రోహం'

ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవిడెన్స్ యాక్ట్ ద్వితీయ స్థాయి సాక్ష్యాధారాల (సెకండరీ లెవల్ ఎవిడెన్స్)గా పరిగణిస్తే, దాని స్థానంలో వచ్చిన భారతీయ సాక్ష్య అధినియమ్ వాటిని ప్రథమ స్థాయి సాక్ష్యాధారులుగా పరిగణిస్తుంది. తద్వారా స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటి సాధనాలతో పాటు, సెమీ కండక్టర్ మెమరీలో నిక్షిప్తమై ఉన్న సమాచారాన్ని కూడా సాక్ష్యా ధారంగా భావిస్తుంది. ప్రభుత్వ విధానాలను విమర్శించడానికి ప్రజ లకు ఉన్న హక్కును హరించి వేయటానికే ఈ చట్టం ఉపయో గపడుతుందన్న విమర్శలు ఎంతో కాలంగా ఉన్నాయి.

అందరికీ సవాళ్లే : కొత్త చట్టాల అమలుకు ముందు (2024 జులై 1వ తేదీకి ముందు) జరిగిన నేరాలను ఐపిసి తదితర పాత చట్టాల ప్రకారం విచారించాల్సి ఉంటుంది. జులై 1 నుంచి జరిగే నేరాలను కొత్త చట్టాల ప్రకారం విచారణ జరపాల్సి ఉంటుంది. ఇది తీవ్ర గందరగోళానికి దారితీసే ప్రమాదం ఉంది. న్యాయవాదులు, న్యాయమూర్తులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ కొత్త చట్టాల విషయంలో సుప్రీంకోర్టు ఏం తీర్పు చెబుతుందో వేచిచూడాలి.

ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య

అతి క్రూరమైన చర్య..

డాక్టర్ కాలేషా బాషా, జిజిహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్

డాక్టర్ కాలేషా బాషా, జిజిహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

కోల్‌కతా ఆర్‌జికె ఎఆర్ మెడికల్ కళాశాల ట్రైనీ డాక్టర్ హత్య అతి క్రూరమైన చర్య అని జిజిహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ కాలేషా బాషా అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ట్రైనీ డాక్టర్‌పై జరిగిన సంఘటనతో అనేక మంది ఆడపిల్లల్లో అభద్రతాభావం, భవి ష్యత్తుపై భరోసా ఏమిటో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. నేటికీ ఆ బాధిత కుటుంబానికి న్యాయం జరగలేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లుగా చేరామంటే పేదలకు వైద్యసేవలు చేయాలనే వచ్చామన్నారు. అలాంటి తమకు ప్రభుత్వం విధి నిర్వహణ సమయంలో తగినంత భద్రత, రక్షణ కల్పించాలన్నారు. మహిళా వైద్యులు, నర్సింగ్ సిబ్బందిపై దాడి చేసేవారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి సత్వర శిక్షలు అమలు చేయాల న్నారు. ఎవరైనా వైద్యులపై అకృత్యాలకు పాల్పడాలంటేనే భయపడాలని, కోల్‌కత్తా వంటి ఘటన మరొకటి జరగకుండా చర్యలు తీసుకో వాలన్నారు. కోల్‌కత్తా నగరంలో మొదలైన ఉద్యమ జ్వాలా దేశ వ్యాప్తంగా విద్యార్థుల్లో, ప్రజల్లో వ్యాపించిందన్నారు. ఈ సంఘటన కేసు విషయంలో దేశ అత్యున్నత న్యాయ స్థానం సుమోటుగా తీసుకుని దేశ ప్రజల ఆరోగ్య సేవలు, అత్యవసరం దృష్ట్యా బాధితులకు న్యాయం చేస్తామని భరోసానిచ్చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలకు వైద్య విద్యార్థులు తాత్కాలికంగా నిరసనలను విరమిస్తున్నట్లు ప్రకటిం చారన్నారు. ఇప్పటికీ దేశ ప్రజల్లో ఈ సంఘట నపట్ల అసంతృప్తి నెలకొందని చెప్పారు. అందులో భాగంగా నెల్లూరు జెవివి ఆధ్వర్యంలో విఆర్ కళాశాల గ్రౌండ్‌లో శాంతియుత నివాళి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటన తర్వాత ఎసి సుబ్బారెడ్డి వైద్య కళాశాల విద్యార్థులు నిరవధికంగా నిరసన కార్యక్ర మాలు, ధర్నాలు, బైక్ ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించార న్నారు. ఈ దీక్షలకు జనవిజ్ఞాన వేదిక, ఇతర ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపాయన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల, నారాయణ మెడికల్ కళాశాల, డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల, ఇంజినీరింగ్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలల నుంచి దాదాపు 2500 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన విద్యా సంస్థల యాజ మాన్యాలకు జెవివి, మెడికల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, యువజన, మహిళా, ఉపాధ్యాయ సంఘాలకు జెవివి ద్వారా ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించే వరకూ న్యాయ పోరాటం చేస్తూనే ఉంటా మన్నారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు కలిసి రావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ట్రైనీ కలెక్టర్‌పై అత్యాచారం, హత్యను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు

పత్రికా రంగం - సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుంద ́రయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదక వర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించు కున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్స వం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్బంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

ప్రజాశక్తి రాష్ట్ర కార్యాలయం

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షి స్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదు పాయాలూ సమ కూర్చవద్దనీ, తెలంగాణా పోరాటం లో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు. సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహ మాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి

వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు–అనుభవాలు'లో పేర్కొన్నారు.

KIMS HOSPITALS™

కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్, దర్గామిట్ట, నెల్లూరు - 524003
ఫోన్ 2312777, 2315835, 36,37,38, సెల్ : 9666 777 335
www.kimshospitals.com kimshospitalsnellore@yahoo.com

గత 24 సం॥రాలుగా నెల్లూరు మరియు పరిసర జిల్లాల ప్రజలకు అధునాతన పరికరాలతో అత్యున్నత ప్రమాణాలు కలిగిన వైద్యసేవలను సామాన్య ప్రజలకు అందుబాటులో అందిస్తున్నటువంటి ఏకైక అగ్రగామి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.

కిమ్స్ హాస్పిటల్ లిమిటెడ్, నెల్లూరు 250 పడకల సూపర్ స్పెషాలిటి హాస్పిటల్

ఏడు ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (సర్జికల్, మెడికల్, కరోనరీ, న్యూరో, రెస్పిరేటరీ, సిటి పోస్ట్ & నియోనేటల్) క్లిష్టమైన రోగాలతో బాధపడుతున్న రోగులకు సేవలందిస్తున్నారు

అన్ని కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులకు క్యాష్‌లెస్ వైద్య సదుపాయం కలదు

క్రెడిట్ ఆర్గనైజేషన్స్
షార్ & ఆరోగ్య భద్రత & ఆరోగ్య సహాయత & ఎ.పి.యస్.పి.డి.సి.యల్ & ఇ.సి.హెచ్.యస్ & ఎపి ట్రాన్స్‌కో & ఎపి జెన్‌కో & పవర్ గ్రిడ్ & బి.ఎస్.ఎన్.ఎల్ & ఇ.పి.ఎఫ్.ఓ

మెడికల్ రీయింబర్స్‌మెంట్
కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులలో అర్హత గలవారికి రీయింబర్స్‌మెంట్ సదుపాయం కలదు.

24/7 Emergency Services

24 x 7 Emergency, Laboratory, Pharmacy, MRI, C.T.SCAN, X-RAY & Ambulance Services Available

సూపర్ స్పెషాలిటీ & స్పెషాలిటీ సర్వీసెస్

- కార్డియాలజీ
- కార్డియో థొరాసిక్ & వ్యాస్కులర్ సర్జరీ
- క్రిటికల్ & ఇంటెన్సివ్ కేర్
- ఎండోక్రైనాలజీ & డయాబెటిస్
- గ్యాస్ట్రో ఎంటరాలజీ(మెడికల్)
- గ్యాస్ట్రో ఎంటరాలజీ(సర్జికల్)
- నెఫ్రాలజీ & డయాలసిస్
- న్యూరాలజీ & స్ట్రోక్ యూనిట్
- న్యూరోసర్జరీ & స్పైన్ సర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ & కాస్మటాలజీ
- సర్జికల్ ఆంకాలజీ
- యూరాలజీ & కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీ
- ఆర్థోపెడిక్స్ & జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జరీ రోబొటెక్ సహాయంతో మెకాళ్ళ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు
- ఆబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ
- అనస్థీయాలజీ & పెయిన్ క్లినిక్
- యాక్సిడెంట్ & ఎమర్జన్సీ కేర్
- పీడియాట్రిక్స్, పీడియాట్రిక్ సర్జరీ & నియోనాటాలజీ
- చెవి, ముక్కు, గొంతు విభాగము
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ & ల్యాపరోస్కోపిక్ సర్జరీ
- పల్మనాలజీ
- డెంటల్
- డెర్మటాలజీ
- క్లినికల్ పాథాలజీ, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ మాలిక్యులర్ బయాలజీ & హిస్టో పాథాలజీ
- రేడియాలజీ & ర్యుమటాలజీ
- సైకియాట్రీ & క్లినికల్ సైకాలజీ
- ఫిజియోథెరఫీ & రీహాబిలిటేషన్
- వెల్‌నెస్ క్లినిక్ & హెల్త్ చెక్స్

ప్రజాశక్తి స్వాగత గీతిక..

ప్రజాశక్తి పత్రిక నిజ
కమ్యూనిజ వేదిక.
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుతూ జనావళికి
సత్యము చాటే గొంతుక.
గణతంత్రం పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాధుల అవినీతిని
కడలగొట్టు అక్లేషిక
చదరగొట్టు ఝూ ఝూ
భ్రిక. వస్తున్నది..
వస్తున్నది వాస్తవాన్ని
తెస్తున్నది.. ప్రఖ్యాపన
మార్క్సియము
వ్యాఖ్యానం చేస్తున్నది.
నడుం కట్టి.. తుడుం
గొట్టి నవమార్గం
వేస్తున్నది.. సుత్తిపట్టి..
కొడవలి ఎత్తి శభరావం
చేస్తున్నది.. జనుల వలన
జనుల కొరక జన
రాజ్యం విత్తుకుంది.
జయపతాక మెత్తుకుంది.

– ఆరుద్ర

శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం అంటూ..
ప్రతినిత్యం ప్రజల సమస్యల
పరిష్కారం కోసం పనిచేస్తూ..
ఉద్యోగ, ఉపాధ్యాయ,
కార్మికుల పక్షాన నిలబడి
వారి హక్కుల కోసం పనిచేస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక కు
విలేకరులకు, సిబ్బందికి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మన్నెం జితేంద్ర గౌడ్
టీడీపీ తిరుపతి పార్లమెంట్ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి, టిపి గూడూరు

శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజా సమస్యలను వెలికితీస్తూ..
ప్రజలను చైతన్యం చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు మరియు విలేకర్లకు
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాయుడు సురేష్
సర్పంచ్, కుడితిపాలెం గ్రామ పంచాయితీ
ఇందుకూరుపేట మండలం

ప్రజాశక్తికి శుభాకాంక్షలు
సమాజశ్రేయస్సు కోసం
నిరంతరంగా అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శిగినం సుబ్రమణ్యం
వైఎస్ఆర్‌సిపి నాయకులు, పల్లిపాలెం, ఇందుకూరుపేట

ప్రజాశక్తి కి
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం వహిస్తూ..
కార్మిక, కర్షక, ఉద్యోగుల సమస్యలపై
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక కు
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఎన్. సునీల్ కుమార్
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఇందుకూరుపేట

ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తూ..
కార్మిక, కర్షక, ఉద్యోగుల సమస్యలపై
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కోసూరు నారాయణ గౌడ్
జనసేన గౌరవ అధ్యక్షులు, టిపి గూడూరు మండలం

శుభాకాంక్షలతో...
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో.. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల
కరదీపికగా.. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా అక్షర సమరం సాగించే ప్రజల పత్రిక..
కార్మిక, కర్షక పుత్రిక.. ప్రజాశక్తి దినపత్రిక నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారంలో
ఓ దిక్సూచిలా ఉంటూ 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
ప్రజాశక్తి దినపత్రిక అన్ని విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందికి జర్నలిస్టు మిత్రులకు
నా హృదయపూర్వక శుభాకాంక్షలు
గుండుబోయిన పెంచలయ్య
తిరుమలపాడు గ్రామం, కలువాయి మండలం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

శుభాకాంక్షలు
ప్రజల కోసం - ప్రగతి కోసం ప్రజాశక్తి
నిరంతర వార్తా స్రవంతి,
ప్రతినిత్యం నిష్పాక్షిక కథనాల మణిహారం,
ప్రజాకోణంతో ముందుకు దూసుకెళుతున్న ప్రజాశక్తి దినపత్రిక కు
మరియు పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులకు, సిబ్బందికి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి అభిమాని
కలువాయి గ్రామం, నెల్లూరు జిల్లా.

ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
44 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై
నిరంతరం అక్షరసమరం సాగిస్తూ..
నిజాలను నిర్భయంగా వ్రాస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కె.విజయభాస్కర్ రెడ్డి, ఎ.ఇ.ఇ.,
నీటిపారుదలశాఖ, ఇందుకూరుపేట మరియు టి.పి. గూడూరు మండలాలు

శుభాకాంక్షలు
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం ! ప్రతికథనం - ప్రజాగణం !!
ప్రతి క్షణం - ప్రజాసంక్షేమం !!! ప్రజల పత్రిక ప్రజాశక్తి
44వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి
మరియు విలేకర్లకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
మావులూరు శ్రీనివాసులు రెడ్డి
వైసిపి మండల కన్వీనర్
కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్, ఇందుకూరుపేట
గూడూరు ప్రభాకర్ రెడ్డి
సీనియర్ నాయకులు
కొమరిక గ్రామం, ఇందుకూరు పేట
బండ్ల జనార్ధన్
వైసిపి గ్రామ కన్వీనర్
కొమరిక గ్రామం, ఇందుకూరుపేట
గూడూరు శివకుమార్ రెడ్డి
వైసిపి రైతు విభాగ అధ్యక్షులు
కొమరిక గ్రామం, ఇందుకూరుపేట

అత్యాచార ఘటనలపై పాలకుల స్పందన కరువు

మాదాల రాము, జనవిజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా కార్యదర్శి

ఇటీవల ఆగస్టు 9వ తేదీన కలకత్తాలోని ఆర్‌జికర్ వైద్యకళాశాల ఆస్పత్రిలో డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతాన్ని దేశం అంతా నిరశించారు. ఆందోళనను వ్యక్త పరిచారు. ముఖ్యంగా వైద్య విద్యార్థులు మరింతగా ఈ అత్యాచార హత్యకు వ్యతిరేకంగా సమ్మె చేశారు. అయితే ఈ నేరాన్ని కప్పి పుచ్చడానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రభుత్వం నిసుగ్గుగా ప్రయత్నం చేసింది. బిజెపి శ్రేణులు తామేదో మహిళా రక్షకులుగా అవతారమెత్తినట్లు బెంగాల్‌లో శాంతిభద్రతలు లేవని రాష్ట్రపతి పాలన విధించాలని, ఆందోళణలు చేశారు.

ఒక్కసారి మనం గమనిస్తే ఈ మధ్య కాలంలో జరిగిన సంఘటనలు గమనిస్తే భారత మహిళా రెజ్లర్‌లపై రైజ్లింగ్ కమిటీ చైర్మన్ చేసిన వేధింపులుకు వ్యతిరేకంగా సంవత్సరం కాలంపాటు ఢిల్లీ విధుల్లో పోరాటం చేసిన మహిళా రెజ్లర్‌లు కనీస స్పందన లేని ప్రధానమంత్రిని మనం చూశాము. యుపిలోని హత్రాస్, ఉన్నావ్‌లో దళిత మహిళలపై జరిగిన రేప్, హత్య ఉదంతాలు కథువాలు చిన్నారిపై ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి మూకల రేప్ హత్య ఉదంతం అయితేనేం.

మణిపూర్ అల్లర్ల సందర్భంగా మహిళలను నగ్నంగా ఊరేగించిన ఉదంతాలు దేశాన్ని ఏలే ప్రతినిధులు నుంచి కనీస నిరసన మాటలు కరువయ్యాయి.

గుజరాత్‌లోని బిల్కిస్‌బానోపై జరిగిన అత్యాచార నిందితులను శిక్షను మినహాయించి విడుదల సందర్భంగా చేసిన సన్మాన సభలు చూస్తే మన సమాజం ఎటు పోతుందో అన్న అనుమానం కలుగుతోంది. కాబట్టి, దేశంలో ఏ మూల ఎవరిపై అత్యాచా రాలు హత్యలు అన్యాయం జరిగినా ప్రతిఘటించాలి. ప్రతిఘటన ఉద్యమాలకు వెన్నుదన్నుగా ప్రజలు నిలిచినప్పుడే ప్రతిఒక్కరూ ఆ అత్యాచారాలను నిరసించినప్పుడే దోషులను కాపాడే రాజకీయ నాయకులను ఎదిరించినపుడే ఇటువంటి ఘటనలు అంతమయ్యే అవకాశం ఉంటుంది.

అంతర్జాతీయస్థాయి విద్యా ప్రమాణాల్లో మేటీ

సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్

సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను అందించే విషయంలో అత్యంత పేరు ప్రఖ్యతలు గలిగిన స్కూల్స్ సరసన నిలుస్తోంది గ్రామీణ ప్రాంతంలో వెలసిన ఓ స్కూల్. అసలు నిన్న మొన్నటి వరకు అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో కూడిన స్కూల్స్ కేవలం పెద్దపెద్ద నగరాలు, పట్టణాలలో మాత్రమే కనిపించేవి. రాష్ట్ర వ్యాప్తంగా భూతద్దం పెట్టి ఎంతగా వెదికినా గ్రామీణ ప్రాంతాలలో అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు కలిగిన స్కూల్స్ కనిపించేవి కాదు. ఎందుకంటే ఆ స్థాయిలో ఏర్పాటు చేయడం ఎంతో వ్యయప్రయాసలతో కూడు కొంది కాబట్టి. దాంతో గ్రామీణ ప్రాంతాలలో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో స్కూల్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఆర్థిక స్థితిమంతులు కూడా సాహసించే వారు కాదు. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా గ్రామీణ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణలతో ఓ స్కూల్ ఏర్పాటైంది. అదే శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం పేడూరు గ్రామంలో వెలసిన సింహపురి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్.

ఒక్క విద్యారంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో విజయపథంలో దూసుకుపోయే విషయంలో చైర్మన్ డి.శివకుమార్, సిబ్బంది చూపుతున్న చొరవ, ప్రత్యేక దృష్టి అటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఇటు విద్యావంతుల ప్రశంసలు అందుకుంటోంది. అందుకు ఆర్చరీ (విలువిద్య) పోటీలో సింహపురి ఇంటర్నేషనల్ స్కూలు బాలికలు 4 పతకాలను అందుకోవడమే నిదర్శనం. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (హైదరాబాద్)లో రాష్ట్ర స్థాయిలో జరిగిన సౌత్‌జోన్ ఆర్చరీ టోర్నమెంట్లలో ఈ హై స్కూల్ బాలబాలికలు ఆర్చరీ అండర్ 14 విభాగంలో అత్యంత ప్రతిభను ప్రదర్శించి బ్రాంజ్ (కాంస్య) పతకాలతో పాటు పార్టీసిపేషన్ సర్టిఫికెట్లను అందుకున్నారు. స్కూల్ చైర్మన్ శివకుమార్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించడంలోనే కాకుండా, ఆటపాటల్లోనూ విద్యార్థులను ప్రోత్సహించే విషయంలో ఏమాత్రం రాజీపడడం లేదు అనేందుకు ఈ స్కూల్ బాలికలు అటు విద్యలోనూ, ఇటు క్రీడల్లోనూ అత్యద్భుతంగా రాణిస్తుండడమే ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతున్న క్రికెట్, టెన్నిస్, వాలీబాల్, స్కేటింగ్, ఫుట్‌బాల్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, మార్షల్ ఆర్ట్స్, టేబుల్ టెన్నిస్, తదితర క్రీడలలో కూడా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తుండడం విశేషం. మరోవైపు ప్రిన్సిపల్ జీనత్ బేగం మొగుల్ శిక్షణలో ఈ స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుండడం మరో విశేషం. అంతర్జాతీయ స్థాయిలో, అత్యుత్తమ స్థాయిలో విద్యా ప్రమాణాలను అందించడమే సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ ఏకైక లక్ష్యం ఉండడం గమణార్హం. అంతేకాకుండా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) అనేది ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్స్‌కు భారతదేశంలో జాతీయ స్థాయి విద్యా మండలి జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా విద్యలో నాణ్యమైన ప్రమాణాలను సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం, టీచర్ల వృత్తిపరమైన సామర్థ్యాలను నవీకరించడం, సాధికారత కార్యక్రమాలను నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఇకపోతే స్మార్ట్ బోర్డులతో బ్రైట్ ఎయిర్ కండిషన్డ్ తరగతి గదులు, అద్భుతమైన లైబ్రరీ, కెరీర్ మార్గదర్శక సెల్, కంప్యూటర్ ల్యాబ్, అద్భుతమైన క్రీడా సౌకర్యాలు, విశాలమైన క్యాంపస్, బహుళ ప్రయోజన కార్యాచరణ బ్లాక్ త దితర సౌకర్యాలను కల్పించడం జరిగింది. అంతేకాక క్లోజ్డ్ సర్క్యూట్ కెమరా (సిసి)ల నిఘాలో క్యాంపస్, తర గతి గదులు వుంటాయి. క్రమశిక్షణను అలవర్చడం ద్వారా ర్యాగింగ్కు అవకాశం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసు కొంటున్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రత కు

విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ చైర్మన్ శివకుమార్

ప్రాధాన్యత ఉంటుంది. ఇందుకోసం నిత్యం క్లీన్‌గా మరుగు దొడ్లను వుంచడం, అర్హులైన వైద్యులు, నర్సుల ప ర్యవేక్షణ, వినోదంతోపాటు విహారయాత్రలకు కూడా ప్రా ధాన్యత ఇస్తు న్నారు. అన్ని రంగాల్లో కూడా ప్రపంచ స్థాయిలో రాణించాలన్నదే చైర్మన్ శివకుమార్ లక్ష్యం. అంతేకాకుండా విద్యార్థులకు వారంతంలో భారీ సైజ్ స్క్రీ న్పై ప్రజాధరణ పొందిన చలన చిత్రాల ప్రదర్శన, ము ఖ్యమైన క్రీడా సంఘటనల ప్రొజెక్షన్, నెలకు ఒకసారి వా ర్డెన్ల పర్యవేక్షణలో స్కూల్ బస్సులో బోధనా సిబ్బందితో కలసి వి హార యాత్రలు నిర్వహిస్తూ విద్యార్థుల మనోవికాసానికి కూడా స్కూల్ యాజమాన్యం కృషి చేస్తోంది. అలాగే విద్యార్థులు తమంతట తామే అత్యుత్తమంగా రాణించేందుకు ప్రోత్సహించడం, అందుకు అవసరమైన అబ్యాస వాతావరణాన్ని అందివ్వడం, అంతేకాక శాశ్వత విలువల గురించి తెలియజేయడం, తద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసి, అనుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన భారతీయ సంస్కతిపై పిల్లలకు అవగాహన కలిగించడం జరుగుతుంది. ఇందుకోసం భారతీయ సాంస్కృతిక విలువలు, వాటి స్వరూపం, అలాగే గ్లోబల్ డిమెన్షన్, సమర్ధత కలిగిన పాఠ్యాంశాలను అందివ్వడం, భారతదేశ సంస్కృతిని తెలిపే విధంగా పాఠశాల వాతావరణాన్ని సృష్టించడం జరిగింది. మరీ ముఖ్యంగా విద్యారంగంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించే కృషి చేస్తున్నారు. అంతేకాక సెంట్రల్ సిలబస్‌తో ప్రతి సబ్జెక్టులో ఎంతో నైపుణ్యం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన సింహపురి ఇంటర్‌నేషనల్ స్కూల్ ప్రత్యేకత. కేవలం నగరాలలో, పట్టణాల్లోని ఇంటర్నేషనల్ స్కూల్లలో ఆర్థిక స్థోమత కలిగిన తల్లి దం డ్రులు మాత్రమే తమ బిడ్డలను ఇంటర్నేషనల్ స్కూల్లో చదివి స్తుంటారు. తమ బిడ్డలను అంతర్జాతీయ విద్యాస్థాయి ప్రమాణాలు కలిగిన స్కూల్లో చదివించాలన్న ఆశ సామాన్య, మధ్య కుటుంబాల వారిలో ఉన్నప్పటికీ పట్టణాలు, నగరాలకు తమ బిడ్డలను పంపి చదివించే స్థోమత లేకపోవడంతో మిన్నకుండి పోతు న్నారు. దాంతో గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నే షనల్ స్కూల్ను ఏర్పాటు చేసి, వారికి అందు బాటులో ఫీజులు ఉండేలా పేడూరులో సింహ పురి పేరుతో ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఏర్పాటు చేసిన చైర్మన్ శివకుమార్‌కు పేద విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

SIMHAPURI
INTERNATIONAL SCHOOL
Makes your future looks bright

కిమ్స్ (బొల్లినేని)లో సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలు

– ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు

కిమ్స్ (బొల్లినేని) సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో నెల్లూరు, పరిసర జిల్లాల ప్రజలకు సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్న ఏకైక అగ్రగామి సంస్థ కిమ్స్ హాస్పిటలే అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు తెలిపారు. నెల్లూరు జిల్లాలో గత 24 సంవత్సరాలుగా సామాన్య ప్రజలకు అందుబాటులో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన అత్యాధునిక పరికరాలతో సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. 2000 సంవత్సరంలో సూపర్ స్పెషాలిటీ, అత్యవసర వైద్యం కోసం చెన్నయ్, హైదరాబాద్ వంటి మహానగరాలకు నెల్లూరు పరిసర ప్రాంతాల ప్రజలు తమ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని దేవుడిపై భారం వేసి ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లేవారన్నారు. కానీ, పెద్దపెద్ద గుండె ఆపరేషన్‌లు, బ్రెయిన్ ఆపరేషన్‌లు వంటి మేజర్ సర్జరీలను నెల్లూరు జిల్లాలో చేసుకొనే అవకాశం లేదన్నారు. అటువంటి పరిస్థితుల్లో డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు 250 పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నెల్లూరులో ప్రారంభించారన్నారు. అందులో కార్డియాలజీ, కార్డియో థొరాసిక్, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ మొదలగు సూపర్ స్పెషాలిటీ విభాగాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అధునాతన పరికరాల తో కూడిన టువంటి ఆపరేషన్ థియే టర్‌ల ను ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌ల ను సూపర్‌స్పెషాలిటీ వైద్య బృందంతో వారి తండ్రి పేరున బొల్లినేని రమణయ్య మెమోరియల్ హాస్పిట ల్‌గా ప్రారంభించారని తెలిపారు. ఈ 24యేళ్ల కాలంలో లక్షలమంది పేదలకు వైద్య సేవలందించి వారి ప్రాణాలను కాపాడి ఆరోగ్యప్రదాయినిగా బొల్లినేని హాస్పిటల్ పేరుప్రఖ్యాతలు సంపాదించుకుందన్నారు. హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన వైద్య బృందం అంకితభావంతో సేవలందించే సిబ్బంది సేవాగుణంతో ముందుకు పోయే యాజమాన్యం ఈ సంస్థ ప్రాముఖ్యమన్నారు. ఎంతో క్లిష్టమైన గుండె ఆపరేషన్‌లు, బ్రెయిన్‌సర్జరీలు, స్పైన్ సర్జరీలు, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు, లివర్ సర్జరీలు, మోకాళ్ల కీళ్ల మార్పిడి సర్జరీలు, హైరిస్క్ గైనకాలజీ సర్జరీలు వంటి పెద్దపెద్ద ఆపరేషన్‌లను తమ వైద్య బృందం చేసిందన్నారు. పెయిన్ క్లీనిక్ పెరాలసిస్ రాకుండా ముందస్తు చర్యలను అనుభవజ్ఞులైన వైద్యులు ఎంతో సునాయాసంగా విజయవంతం చేసి ఎన్నోలక్షల మంది రోగులకు స్వస్థత చేకూర్చారని తెలిపారు. నెల్లూరు, పరిసర జిల్లాల ప్రజలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారికి మొదటగా గుర్తొచ్చేది కిమ్స్ (బొల్లినేని) హాస్పిటల్ అని గర్వంగా చెప్పగలుగుతున్నామన్నారు. హాస్పిటల్ ప్రారంభం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎపి, తెలంగాణా, ఇతర రాష్ట్రాలలో శాఖోపశాఖలుగా బొల్లినేని విస్తరించిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు తెలియజేశారు.

కిమ్స్ (బొల్లినేని) సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

తెలుగు జర్నలిజానికి బాట వేసిన 'ఆంధ్ర విశారద'

ప్రముఖ సాహితీవేత్తగానూ, చక్కని సినీ రచయితగానూ ప్రఖ్యాతి చెందిన 'ఆంధ్ర విశారద' తాపీ ధర్మా రావుగారు కొత్త తరానికి కావలసిన కొత్త తరహా తెలుగు పత్రికలను అందించిన మేటి పాత్రికేయుడు. ఆయన అనేక పత్రికలకు సంపాదకత్వ బాధ్యతలను నిర్వహించిన సాహితీ పాత్రికేయుడు. నేటి ఒరిస్సాలోని బరంపురంలో 1887లో జన్మించిన తాపీవారు కందుకూరి వీరేశలింగం ప్రభావంతో సంఘ సంస్కరణ కాంక్ష వ్యక్తం చేశారు. తొలుత గ్రాంథిక భాష పట్ల మొగ్గుచూపారు. మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో 1909లో బిఏ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడైన ఆయన 1912లో 'కొండెగాడు' అనే పత్రికను నిర్వహించారు. ఆ తరువాత జస్టిస్ పార్టీ అధికార పత్రిక ' సమదర్శిని' ఎడిటర్‌గా నియమితులయ్యారు. రాజకీయాలను సాహిత్యాన్ని సముచిత రీతిలో కలగలిపే వారు.

ఆ తరువాత పిఠాపురం రాజు స్థాపించిన పీపుల్స్ పార్టీ తరపున ప్రారంభించబడిన "జనవాణి" పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించారు. ఆ పత్రికను పూర్తిగా వ్యవహారిక తెలుగులో నిర్వహించిన తొలి సంపాదకుడాయన. 'జనవాణి' ద్వారా ఆయన ఎన్నో ప్రయోగాలు చేశారు. విదేశీ పత్రికలను సేకరించి, వాటి స్ఫూర్తితో తెలుగు పత్రికకు అనువైన పద్ధతిని రూపొందించే వారు. ముఖ్యంగా గ్రాంథిక భాషను పూర్తిగా విడనాడి జనం నిత్యం పలికే భాషను పత్రికలో ప్రవేశపెట్టారు. ఆ పత్రికలోనే నార్ల వెంకటేశ్వరరావు న్యూస్ ఎడిటర్‌గా పూర్తిస్థాయి పాత్రికేయుడిగా అభివృద్ధి చెందారు.

'జనవాణి' మూతపడిన తరువాత తన అభిప్రాయాలను వెలిబుచ్చేందుకు 'కాగడా' పేరుతో ధర్మారావు ఒక వారపత్రికను నిర్వహించారు. అది రెండేళ్లు మాత్రమే నడిచింది. కొన్నాళ్లకు 'జనవాణి' పేరిట వారపత్రికను ప్రారంభించారు. అది కమ్యూనిస్టు తదితర అభ్యుదయ శక్తులపై తీవ్ర నిర్బంధ విధానం సాగుతున్న కాలం. అలాంటి పరిస్థితుల్లో జనవాణి పత్రికకు, అంతకుముందు ప్రజాశక్తి దినపత్రికలో పని చేసిన తన కుమారుడు మోహనరావు, బమ్మారెడ్డిగార్లను ఉప సంపాదకులుగా నియమించి, ప్రగతిశీల పత్రికగా వెలుగొందడానికి అవకాశం కల్పించారు. కాటూరు ఎలమర్రుల్లో జరిగిన ఘోర దురంతాలను బట్టబయలు చేయడానికి, కమ్యూనిస్టు తదితర అభ్యుదయకారుల కార్యకలాపాల ప్రచురణకు అవకాశం కల్పించారు.

'కొండెగాడు', 'కొత్వాల్ సందేహి' అనే మారు పేర్లతో వందలాది వ్యాసాలను రాసేవారు.ఆయన రచించిన పలు విమర్శనాత్మక గ్రంథాలు– 'దేవాలయాల మీద బూతుబమ్మలెందుకు? 'పెళ్ళి–దాని పుట్టుపూర్వోత్తరాలు', 'కొత్త పాళీ' 'ఇనుప కచ్చడాలు' వంటి గ్రంథాలను తెలుగు ప్రజలకు అందించారు. 'మాలపల్లి', 'రైతుబిడ్డ' వంటి సాంఘిక ప్రయోజనంగల చలనచిత్రాలకు సంభాషణలూ రాశారు. ప్రథమాంధ్ర అభ్యుదయ రచయితల మహాసభకు అధ్యక్షత వహించారు. 'తాతాజీ' అని అందరి ఆదరాభిమానాలను మెండుగా చొరగొన్న తాపీ ధర్మారావుగారు 1973 మే 8వ తేదీన కన్నుమూశారు. ఆయన నేటి తెలుగు జర్నలిజానికి రాచబాట వేసిన మార్గదర్శి.

కొత్త ప్రభుత్వం ముందున్న సవాళ్లు..!

కొత్త ప్రభుత్వంపై ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. పెద్ద సంఖ్యలో మంత్రుల దగ్గరకు ప్రత్యేకించి లోకేష్, పవన్ కళ్యాణ్‌ల దగ్గరకు వస్తున్న జనాల్ని చూస్తే అర్థమవుతుంది. వ్యక్తిగత సమస్యలే కాదు తెలుగుదేశం ఎన్నికల వాగ్దానాలు కూడా ప్రజల్లో ఆశలను సృష్టించాయి. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న సూపర్ 6 సహా వివిధ అంశాలే కాకుండా యువగళం పాద యాత్ర సందర్భంలోనూ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల సభల్లోనూ ఆయా తరగ తుల, ప్రాం తాల సమస్యల పరిష్కా రానికి నాయకులు అనేక వాగ్దానాలు చేశారు. అధి కారం చేపట్టడంతోనే ఐదు ఫైళ్ళపై సంతకాలు చేయడంతో ఈ ఆశలు మరింత పెరిగాయి. ఈ ఐదు అంశాలపై మొదటి క్యాబినెట్‌లో నిర్ణయాలు కూడా జరిగిపోయాయి. కీలకమైన సూపర్ 6 హామీల అమలుపై ఇంకా స్పష్టత రాలేదు. వీటిపై రకరకాల ప్రచారాలు సాగుతు న్నాయి. వీటిపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ వాగ్దానాలు ఎప్పటి నుండి అమలవు తాయి? ఎలా అమలవుతాయన్న ది ముఖ్యమైన అంశం.

2024 ప్రజా తీర్పు రాష్ట్రంలో కొత్తగా కొలువు తీరిన పాత తెలుగుదేశం ప్రభుత్వానికి అనేక సవాళ్ళు విసురుతోంది. గత ప్రభుత్వంపై విసుగెత్తి తీవ్ర వ్యతిరేకతతో జనం ఓటేశారు. వైఎస్ఆర్‌సిపి కి 40 శాతం ఓట్లు వచ్చినా 11 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రజా తీర్పునకు అనుగుణంగా ప్రతిపక్షంలో కూర్చొని పోరాడడానికి బదులు రాష్ట్రపతి పాలన కోసం డిమాండ్ చేయడం, హోదా కోసం పాకులాడటం వల్ల ప్రజలు హర్షించరు. బిజెపిని బలపరిచి మట్టి కరిచినా, కేంద్రం పట్ల అదే లొంగుబాటు వైఖరి ప్రదర్శిస్తున్నది. ఫలితాలకు ముందు తిరిగి అధికారంలోకి వస్తామన్న ధీమాతో జగన్ మోహన్ రెడ్డి ఆశ్చర్యకరమైన ఫలితాలు చూస్తారని ప్రజలకు పజిల్ విసిరారు. కానీ ఆ ఫలితమే ఇలా ఉంటుందని ఆయన కలలో కూడా ఊహించి ఉండరు. ప్రజల ఆగ్రహం అర్థమవుతున్నా దానిపై ఆత్మావలోకనం చేసుకునే పరిస్థితి కూడా లేదు. చేసిన తప్పుల్ని దిద్దుకోవాలన్న ధోరణి కన్నా ప్రజలపై నింద మోపి తప్పుకునే ధోరణే ఎక్కువగా కనిపిస్తున్నది. ఒక బాధ్యతాయుత మైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ తిరిగి ప్రజాభిమానాన్ని చూరగొనాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రతిపక్షం బలహీనంగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రజలు, వారిని కదిలించే ఉద్యమాలు, సంఘాలే ప్రతిపక్షంగా వ్యవహరించే కొత్త పరిస్థితి ఏర్పడింది. ఆ రీత్యా ప్రజా సంఘాలు, వామపక్షాలపై మరింత బాధ్యత పెరుగుతుంది.

56 శాతం ఓట్లు, 164 సీట్లతో తెలుగుదేశం సారథ్యంలోని జనసేన, బిజెపి కూటమి అధికారాన్ని చేపట్టింది. కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఊతకర్రలేసి నిలబెట్టడంలో టిడిపి ది ముఖ్య పాత్ర. అలాగే రాష్ట్రంలో ప్రజా తిరస్కారానికి గురైన బిజెపికి జవసత్వాలు కల్పించి లేని గౌరవాన్ని ఆపాదించింది కూడా తెలుగుదేశమే. ఆ రీత్యా రాష్ట్రంలో భవిష్యత్తులో మతోన్మాదం పెచ్చరిల్లినా, రాజ్యాంగ మూల స్థంభమైన లౌకిక వాదానికి దెబ్బ తగిలినా దానికి తెలుగుదేశమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. తెలుగుదేశం అనుసరిస్తున్న ఈ హానికరమైన రాజకీయ వైఖరిని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఒకవైపు లౌకికవాద పరిరక్షణకు, మరోవైపు రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న విద్రోహానికి వ్యతిరేకంగా పోరాడు తూనే, మరోవైపు రాష్ట్ర ప్రజల న్యాయమైన హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన బాధ్యత నేడు వామపక్షాలపై ఉంది.

మోడీని నెత్తికెత్తుకున్న జగన్ ఓటమి

వైసిపిపై ఆగ్రహంతో ప్రజలు తెలుగుదేశం కూటమికి ఘన విజయం చేకూర్చారు. తెలుగుదేశం, జనసేన కలవడం ఈ కూటమికి బలం చేకూర్చింది. మన రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపితో కూటమి కట్టి నప్పటికీ అనేక సెక్షన్లు టిడిపికి ఓటేశాయి. జగన్ ఓడిపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయే మోనని భయపడినవారిని సూపర్ 6 లాంటి నినాదాలు ఆకర్షిం చాయి. గత ప్రభుత్వ తప్పుడు విధానాలు కొనసాగించినా, తామిచ్చిన హామీలు అమలు జరపకపోయినా ప్రజలు అంగీకరించ బోరని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. గత ప్రభుత్వ ఓటమి నుండి టిడిపి పాఠాలు నేర్చుకోవాలి.

జగన్ విధ్వంసకర, అప్రజాస్వామిక పద్ధతులే అతన్ని ఓడించాయని పైకి చూసేవారికి కనిపించవచ్చు. అది వాస్తవం కూడా. కానీ తెలుగుదేశం వాళ్ళు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా కనపడని ఒక ముఖ్యమైన కారణాన్ని వారు గుర్తించాలి. అది మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా ఇక్కడ జగన్ అమలు జరపటం ప్రజల ఆగ్రహానికి ప్రధాన కారణం. ఉదాహరణకు ఎన్నికల చివరి వారంలో తెలుగుదేశం ఒక పథకం ప్రకారం పేల్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో తీసుకువచ్చిందే. అది మన రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులకు వర్తించే చట్టం కాదు. అంతర్జాతీయ పెట్టుబడిదారుల సౌకర్యార్థం నీతి ఆయోగ్ తెచ్చిన ఈ చట్టాన్ని యథాతథంగా ప్రవేశపెట్టడం, రైతుల, పట్టణ మధ్యతరగతి ప్రజల ఆగ్రహానికి కారణమైంది. అప్పటికే పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ వేయడం, సర్వే అనంతరం రికార్డుల ఒరిజినల్ కాపీలను తన దగ్గర పెట్టుకొని జిరాక్సు కాపీలు ఇస్తామనడం, రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయి అప్పుల కోసం దొరికిన ఆస్తులు తాకట్టు పెట్టిన నేపథ్యంలో ప్రజల్లో భయాందోళనలు పెంచింది. అలాగే వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం కూడా కేంద్రం ఆదేశాల మేరకు జరిగిందే. అప్పు తెచ్చు కోవడానికి కేంద్రం అనుమతివ్వాలంటే స్మార్ట్ మీటర్లు పెట్టాలన్న షరతు విధించింది. వెనకా ముందు ఆలోచించకుండా రైతుల మెడకు ఉరి బిగిస్తున్నామన్న అంచనా లేకుండా–గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డికి ఉచిత విద్యుత్ తోడ్పడిందన్న చరిత్ర కూడా మరచిపోయి–మోడీ చెప్పినట్టు ఆడటం రైతుల్లో వ్యతిరేకతను పెంచింది. తనకు మెజారిటీ సీట్లు వస్తాయనుకున్న రాయలసీమలో సైతం ఆఖరికి వైఎస్ఆర్‌సిపి ని బలపరిచే రైతులు కూడా ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటేశారంటే వీటి ప్రభావం అర్థమవుతుంది. మూడు వ్యవసాయ చట్టాలకు పార్లమెంటులో మద్దతునివ్వడం, దానికి వ్యతిరేకంగా సాగిన రైతుల ఆందోళనకు దూరంగా వుండటం, వ్యవసాయాన్ని అదానీ లాంటి బడా కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడతారన్న అభిప్రాయాన్ని బలపర్చింది. ప్రత్యేక హోదా గురించి మాట్లాడకపోవటం, విభజన చట్టంలోని హామీలను మరిచిపోయి కేంద్రాన్ని నిలదీయకపోవటం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు పరోక్షంగా తలూపటం, పోలవరం నిర్వాసితులకు నిధులివ్వకపోయినా మౌనంగా ఆమోదించటం, కడప ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి వదిలేయటం, కృష్ణపట్నం, గంగవరం పోర్టులను అదానీ పరం చేయడం వగైరా వాస్తవాలన్నీ జగన్ లొంగు బాటుకు నిదర్శనాలు. ఈ అంశాలన్నీ జగన్‌పై వ్యతిరేకతను పెంచాయన్న వాస్తవాన్ని తెలుగు దేశం అంగీకరించలేకపోతే ఏ పాఠం నేర్చుకోనట్లే. ఒకవైపు వైఎస్ఆర్‌సిపి లౌకిక పార్టీగా మైనారిటీల పక్షం ఉంటానంటూనే మరోవైపు బిజెపికి మద్దతునివ్వటం, ఆ బిజెపి తెచ్చిన సిఎఎ, యుసిసి, చట్టాలను గట్టిగా వ్యతిరేకించకపోవటం, మణిపూర్‌లో దారుణ మారణకాండను ఖండించకపోవటం, ఢిల్లీలో మైనారిటీలపై దాడులను సహించటం మైనారిటీల్లో అనేక అనుమానాలు కలిగించింది. మోడీని నమ్ముకున్న జగన్ మునిగిపోయినట్లే మన పక్కనే ఒరిస్సాలో బిజెడి, తమిళనాడులో అన్నా డిఎంకె, కర్ణాటకలో జెడిఎస్, మహారాష్ట్రలో శివసేన (షిండే), తెలంగాణలో బిఆర్ఎస్, ఉత్తర ప్రదేశ్‌లో మాయావతి, పంజాబ్‌లో అకాలీదళ్ ఇలా అనేక ప్రాంతీయ పార్టీలు బిజెపితో స్నేహం చేసి లొంగుబాటు వైఖరి తీసుకొని దెబ్బతిన్నాయి. బిజెపిపై తిరుగుబాటు చేసి ఎన్‌డిఎ నుండి బయటకు వచ్చిన నితీష్ ఆఖరి క్షణంలో తిరిగి బిజెపి గూటికి చేరినా తన ఉనికిని కాపాడుకోగలిగారు. బిజెపిని ఢీకొట్టి ఎస్‌పి, ఆర్‌జెడి, డిఎంకె, ఆమ్ ఆద్మీ, తృణముల్ కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్ థాకరే) తమ బలాన్ని నిరూపించుకున్నాయి. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కేంద్ర బిజెపి విధానాలకు తెలుగుదేశం కూడా జైకొట్టింది. వైసిపి అనుభవాల నుండి తెలుగుదేశం పాఠం నేర్చుకోకపోతే అదే అనుభవం పునరావృతం అవుతుంది. తెలుగుదేశం భవిష్యత్తును నిర్ణయించే ప్రధాన రాజకీయ అంశం ఇదే.

/ వ్యాసకర్త సిపిఎం ఎ.పి. రాష్ట్ర కార్యదర్శి /

మెడికవర్ అంటే కేవలం హాస్పిటల్ కాదు
మీ కుటుంబంలో ఒకరు !

మెడికవర్ హాస్పిటల్స్

మల్టీ స్పెషాల్టీ మరియు క్యాన్సర్ వైద్య సేవలు

- కార్డియాలజీ
- ఎలక్ట్రో కార్డియాలజీ
- కార్డియోథొరాసిక్ సర్జరీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జరీ
- న్యూరాలజీ
- న్యూరోసర్జరీ
- స్పయిన్ సర్జరీ
- మెడికల్ &
- సర్జికల్ ఆంకాలజీ
- రేడియేషన్ ఆంకాలజీ
- జనరల్ మెడిసిన్
- పల్మనాలజీ
- యూరాలజీ
- నెఫ్రాలజీ
- జనరల్ సర్జరీ
- లాప్రోస్కోపి సర్జరీ
- గ్యాస్ట్రోఎంటరాలజీ
- గైనకాలజీ
- పీడియాట్రిక్స్
- నియోనెటాలజీ
- ఎనస్థీషియాలజీ
- ఫిజియోథెరపీ
- డెంటల్ కేర్
- క్రిటికల్ కేర్
- ఎమర్జెన్సీ మెడిసిన్

EHS, CGHS, ESI, SCR, APSPDCL, ఆరోగ్య శ్రీ, ఆరోగ్య భద్రత సహాయత & అన్ని ఇన్సూరెన్స్‌లకు క్యాష్‌లెస్ సదుపాయం కలదు

చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్స్, నెల్లూరు